# పత్రిక ప్రకటన

- మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి రాష్ట్ర స్వంత ఆదాయ వనరులతో గణనీయమైన వృద్ధిని సాధించింది. ఈ క్రింది పట్టికలో భారతదేశంలోని మిగతా రాష్ట్రాలతో పోల్చితే 17.2 శాతం సాలుసరివృద్ధి రేటుతో గత 4 సంవత్సరాల నుండి అగ్రస్థానంలో కొనసాగుతుంది.

| Sl. No. | State | State-Own Tax Reveneus (Rs. In Crore) | | | | Grwoth Rates | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 (Prov.) | 2015-16 | 2016-17 | 2017-18 | Annual Average Growth Rate (from 2014-15 to 2017-18) |
| 1 | Telangana | 35,146 | 39,975 | 48,408 | 56,520 | 13.7 | 21.1 | 16.8 | 17.2 |
| 2 | Haryana | 27,635 | 30,929 | 34,026 | 41,091 | 11.9 | 10.0 | 20.8 | 14.2 |
| 3 | Maharashtra | 1,15,090 | 1,26,608 | 1,36,616 | 1,69,059 | 10.0 | 7.9 | 23.7 | 13.9 |
| 4 | Jharkhand | 10,350 | 11,479 | 13,299 | NA | 10.9 | 15.9 | | 13.4 |
| 5 | Odisha | 19,828 | 22,527 | 22,852 | 27,914 | 13.6 | 1.4 | 22.1 | 12.4 |
| 6 | West Bengal | 39,412 | 42,492 | 45,466 | 52,721 | 7.8 | 7.0 | 16.0 | 10.3 |
| 7 | Kerala | 35,233 | 38,995 | 42,176 | 46,460 | 10.7 | 8.2 | 10.2 | 9.7 |
| 8 | Punjab | 25,570 | 26,690 | 27,747 | 31,918 | 4.4 | 4.0 | 15.0 | 7.8 |
| 9 | Karnataka | 70,180 | 75,550 | 82,956 | 87,019 | 7.7 | 9.8 | 4.9 | 7.5 |
| 10 | Rajasthan | 38,673 | 42,713 | 44,372 | 47,803 | 10.4 | 3.9 | 7.7 | 7.4 |
| 11 | Gujarat | 61,340 | 62,649 | 64,443 | 75,238 | 2.1 | 2.9 | 16.8 | 7.2 |
| 12 | Chhattisgarh | 15,707 | 17,075 | 18,945 | 19,340 | 8.7 | 11.0 | 2.1 | 7.2 |
| 13 | Andhra Pradesh | 35,828 | 39,907 | 44,181 | 43,319 | 11.4 | 10.7 | -2.0 | 6.7 |
| 14 | Tamil Nadu | 78,657 | 80,476 | 85,941 | 93,795 | 2.3 | 6.8 | 9.1 | 6.1 |
| 15 | Madhya Pradesh | 36,567 | 40,214 | 44,194 | 41,781 | 10.0 | 9.9 | -5.5 | 4.8 |
| 16 | Goa | 3,896 | 3,914 | 4,261 | NA | 0.5 | 8.9 | | 4.7 |
| 17 | Uttar Pradesh | 74,172 | 81,106 | 85,966 | 76,986 | 9.3 | 6.0 | -10.4 | 1.6 |
| 18 | Bihar | 20,750 | 25,449 | 23,742 | 15,004 | 22.6 | -6.7 | -36.8 | -7.0 |

Source: As per CAG Website (http://www.cag.gov.in)

- Note: 1. * 2014-15 figures for Telangana and Andhra Pradesh are annualised for comparison purpose. Actuals for 2014-15 (i.e., from 02.06.2014 to 31.03.2018) were Telangana: Rs.29,288 crore and for Andhra Pradesh: Rs.29,857 crore.
- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఉచిత పథకాలుగా అభివర్ణించడం సరికాదు.
- వ్యవసాయ రంగంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మరియు వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింప చేయడానికి రైతు సంక్షేమమే

ధ్యేయంగా ప్రవేశపెట్టబడిన పథకాలైన వ్యవసాయపెట్టుబడి పథకం, రైతుబంధు లాంటి పథకాలు భారతదేశంలోని అనేక మంది మేధావులు, విధాననిర్ణేతల మన్ననలను పొందింది. ఇట్ట పథకాలను ఉచిత పథకాలుగా ముద్రవేసి ప్రభుత్వంపై భారంగా భావించడం సరికాదు.

- రాష్ట్రం చేసే అప్పులు, ఎఫ్ఆర్బియం పరిమితికి లోబడే చేయడం జరుగుతుంది. సమర్థ ఆర్థిక నిర్వహణతో రెవిన్యూ లోటును తగ్గించి, సుస్థిర ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి కృషి చేయడం జరుగుతుంది.
- రైతుబంధు పథకం, ఉద్యోగులకు వేతన సవరణ మొదలైనవాటి ఖర్చును బడ్జెట్ 2018-19 అంచనాలలో పొందుపర్చడం జరిగింది. సదరు పథకాల వ్యయంలో అసంబద్ధమైన పెరుగుదల లేదు.
- ప్రభుత్వ ప్రాధాన్య పథకాలైన గొర్రెల మరియు బర్రెల పంపిణీ పథకాలకు ఎన్సిడిసి ద్వారా రుణాలను పొంది లమలు చేయడం జరుగుతుంది. ఇట్టి పథకాలను అమలు చేయడంలో ఏ విధమైన ఆర్థిక పరమైన అడ్డంకులు లేవు.
- జిహెచ్ఎంసి పరిధిలో అమలు పరుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, సదరు సంస్థ నిధులను సమకూర్చుకుంటుంది.(స్వంత మరియు మార్కెట్ లోన్ల ద్వారా).
- గ్యారంటి నిబంధనలకనుగుణంగానే ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు పూచికత్తును ఇస్తుంది. ఆర్బిఐ ద్వారా నేరుగా ఎటువంటి రుణం తీసుకోవడం లేదు మరియు జరగదు. అట్లాగే విదేశీ రుణసహాయ సంస్థలైన ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు మొదలైన సంస్థల నుండి రుణాలను తీసుకోవాలనే ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదు.
- రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలన్నింటికి నిధుల కేటాయింపులు బడ్జెట్ 2018-19 అంచనాలలో పొందుపరచడం జరిగింది. వీటి అమలుకు ఆర్థిక పరమైన ఇబ్బందులేమి లేవు.

- నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నూతన ఒరవడి సృష్టిస్తు తన యొక్క అధ్భుతమైన పనితీరుతో, ప్రజల ఆకాంక్షల మేరకు, సమగ్ర అభివృద్ధితో బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తుంది కానీ రుణభారం పరిమితికి లోబడి ఉన్నది. అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేదు.